### మిర్యాలగూడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు

# నిధులు కేటాయించాలి


- సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు ఏప్రిల్ 15వరకు నీరందించాలి
- అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ మార్చి 18:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలో జరగనున్న, జరిగే పనులకు నిధులు కేటాయించాలని, సమస్యల, అభివృద్ధిపై రాష్ట్ర శాసనసభలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం గళం విప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ ఈరోజు ఇక్కడ నిల్చునే ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు పేరు పేరున పాదాభివందనాలు తెలిపారు. నియోజకవర్గ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అదనపు భవన నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తయిందని మిగిలిన పనులు కూడా వేగవంతంగా పూర్తయ్యేందుకు నిధులు విడుదల చేసి సహకరించాలని కోరారు.దామరచర్ల మండల పరిసరాలలో గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని అన్నారు.మిర్యాలగూడ ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్స్ ఉన్న పారిశ్రామిక నియోజకవర్గంలోని పట్టణానికి, పరిశ్రమలకు వేరు వేరుగా కరెంట్ సప్లై చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ పరిసరాలలో అత్యధికంగా గిరిజన తండాలు ఉన్నాయని వారందరికీ ప్రత్యేక ఇండ్లను మంజూరు చేసి వారికి అండగా ఉండాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులోని పొలాలకు నీరు అందక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, పంట చేతికి రాలేదని ఏప్రిల్ 15 వరకు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరారు.దామరచర్ల, అడవీదేవులపల్లి మండలాల పరిసరాలలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న రైతులకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చారు. ఇప్పటివరకు మళ్లీ వారిని ఎవరు పట్టించుకోలేదని అక్కడే వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న రైతులకు భూమాత ప్రాజెక్ట్ ద్వారా పట్టాలు అందజేయాలని కోరారు.దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిసరాల్లో నదులు ఉన్నప్పటికీ అక్కడి ప్రజలు త్రాగు నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య మరింత అధికం అయ్యేలా ఉంది వారికి త్రాగు నీటిని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు.మిర్యాలగూడ పట్టణంలోని రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా ఎస్డిఎఫ్ ఫండ్స్ మంజూరు చేయాలని కోరారు.అంతేకాదు దామరచర్ల వాడపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ప్రసిద్ధి దేవాలయాలు ఉన్నాయని రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు ఆ దేవాలయాలను సందర్శించుకునేదుకు వస్తుంటారు దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన 4 ఎత్తిపోతల పథకాలు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ఆర్ అండ్ బి లింక్ రోడ్స్ ఏర్పాటు చేయడంతో పాటు మంజూరయిన నాలుగు నూతన ఫ్లైఓవర్స్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించాలని కోరారు.అలాగే వాడపల్లి , గణేష్ పాడ్ ల మధ్య బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్ల లు , భూములు, కోల్పోయిన గ్రామస్థులకు, రైతులకు ఆర్ అండ్ ఆర్ బాధితులకు త్వరగా ఉద్యోగాల పత్రాలు అందజేయాలని కోరారు.

# తహసిల్దార్‌కి వినతి పత్రం



# నవభూమి నల్లగొండ

అనుబంధం

19 మార్చి ,2025 బుధవారం పేజిలు:3

www.epaper.navabhoomi.in


### 20న కేటీఆర్ పర్యటనను

# విజయవంతం చేయాలి

- గుగులోత్ కృష్ణా నాయక్...గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు
- కడియం వెంకట్ రెడ్డి హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



**గరిడేపల్లి నవభూమి:** ఈ నెల 20వ తేదీ గురువారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ తెలంగాణ రాష్ట్ర ఐ.టి అండ్ మున్సిపల్ శాఖ మాత్యులు శ్రీ కేటీఆర్, గారు విచ్చేయుచున్నారు... కావున ?మాజీ మంత్రివర్యులు శ్రీ.గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అధ్యక్షతన.. జరిగే జిల్లా పార్టీ సమావేశంలో, కేటీఆర్ పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, వారు మాట్లాడుతూ గరిడేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో..లి సర్వారం పిఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి, గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కీతవారిగూడెం మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, కొత్తగూడెం మాజి ఎంపీటీసీ కడియం వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తాళ్ళమల్కాపురం మాజీ సర్పంచ్ జ్యోతి గురవయ్య,మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, మాజీ సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ సైదిరెడ్డి, గడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ మేకల శోభన్ బాబు,రాయినిగూడెం సీనియర్ నాయకులు బేక్కం విజయ్, బొలిశెట్టి సుధీర్, ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్,గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు,చామకూరి అంజి,మహమ్మద్ రాజమౌళి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కీత నాగరాజు, బండ్ల గోపాల్, ఎస్ కే అస్గర్, బీఆర్ఎస్ యూత్ నాయకులు అనంత్ నాగయ్య మరియు %దీ=గా% నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి





2

## కనుల పండుగగా స్వామివారి రథోత్సవం



**భూదాన్‌పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో గల శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవాలయ తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం కన్నుల పండుగగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా రథాన్ని పూలతో అలంకరింపజేసి ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలను ధరింపజేసి మేళతాళ, మృగంధ ,వాయిద్యాల, కోలాట భజనలతో స్వామి వారి ఊరేగింపును నగర పురవీధులకుండా ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా స్వామివారికి ప్రజలు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి ,కొంగరి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అనుకుంటా బాలచంద్రన్ గౌడ్, ధర్మకర్తలు దేవగారి ధనుంజయ, మోడపు అశోక్ గౌడ్, మునుకుంట్ల రామ్ కుమార్ గౌడ్, గోదాసు శ్రీనివాస్ మన్నే దానయ్య, పోతగల్ల రవి ,దోరగాళ్ల ప్రభాకర్ కొండమడుగు భాస్కర్ ,గోలకొండ సుగుణమ్మ మల్లయ్య., ఈటమోనీధనలక్ష్మి పాండు, పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన బీఆర్ఎస్ నాయకులు





**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలము,గడ్డిపల్లి గ్రామానికి చెందిన BRS నాయకులు గులాం తండ్రి గౌస్ అనారోగ్యంతో మృతి చెందారు. కావున ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి, భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో.. BRS మండల పార్టీ అధ్యక్షుడు గూగులోత్ కృష్ణ నాయక్, గడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ శోభన్ బాబు, మాజీ సర్పంచ్ బాణోత్ వెంకటేశ్వర్లు, బొమ్మకంటి రాజు, రాజేష్, బచ్చు వెంకటేశ్వర్లు, ఫణిందర్ సతీష్, రాకేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు. మృతుడు గౌస్,నవభూమి ఎడిటర్ అజీద్‌కు మేనమామ కూడా అవుతారు.

## మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించరా

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 18:-** మహిళలకు చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్ ఎప్పుడు కల్పిస్తారని మిర్యాలగూడ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఒన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ, టూ టౌన్ కార్యదర్శి పాదూరి గోవర్ధన ప్రశ్నించారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళల సమస్యలపై సర్వే, సభ్యత్వ కార్యక్రమం 34వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు వాగ్దానాలు చేయడం తప్ప అమలులో వెనుకబడి పోయారని ఆరోపించారు. మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే ఐద్వా లో సభ్యులుగా చేరాలని కోరారు. కార్యక్రమంలో ఉదయలక్ష్మి,దుర్గ,లత,సౌభాగ్యం,జ్యోతి,లత పాల్గొన్నారు.



# గరిడేపల్లి తహసిల్దార్‌కి వినతి పత్రం

◆ సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్



**గరిడేపల్లి నవభూమి:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి స్థానిక సమస్యలపై తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ మాట్లాడుతూ మండలంలో అంతర్గత రోడ్లను వెంటనే శాంక్షన్ చేయాలని పల్లె వెలుగు బస్సులను అన్ని గ్రామాల్లో నడిచే విధంగా ఒక విధంగా చర్యలు తీసుకోవాలని మునగాల నుండి వెల్దండ మీదుగా ఉత్తర్ నగర్ వరకు కోదాడ డిపో బస్సు ఇంతకుముందు నడిచేదని ఒక బస్సు కోదాడ నుండి హుజూర్నగర్ సర్వారం గానుబండ మీదుగా నడిచేది మిర్యాలగూడ డిపో బస్సు మిర్యాలగూడ నుండి నేరేడుచర్ల గరిడేపల్లి కల్మలచెరువు వేతవాకిళ్ల ఇది కూడా ఆగిపోయినది సూర్యాపేట డిపోకు సంబంధించిన బస్సు సూర్యాపేట నుండి గరిడేపల్లి అబిరెడ్డిగూడెం లక్ష్మీపురం సర్వారం మీదుగా హుజూర్నగర్ కు వెళ్ళేది ఈ బస్సు గడ్డి పెళ్ల మోడల్ స్కూల్ కి వెళ్లే పిల్లలకి సూర్యాపేట కలెక్టర్ ఆఫీస్ ఉపయోగపడేది ఇలాంటి పల్లె బస్సులన్నీ ఆగిపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ అన్నారు దీంతో పాటు ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా ఉపాధి హామీ కార్డులు వృద్ధాప్య పెన్షన్లు దరఖాస్తులు పెట్టుకొని సంవత్సరం కాలం గడుస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు ఈ పథకాల విషయంలో ఎలాంటి సమాధానం ఇవ్వకుండా దాటవేయటం సరైన కాదని అన్నారు వెంటనే కొత్త పెన్షన్ శాంక్షన్ చేయాలని రేషన్ కార్డులు ఇవ్వాలని సన్నబియ్యం ఇస్తానని చెప్పేసి అవి కూడా ఇవ్వటం లేదని అన్నారు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కళ్యాణ్ లక్ష్మి పథకం తో పాటు ఆడపిల్లలకి తులం బంగారం ఇస్తానని చెప్పి హామీ ఇచ్చి అమలు చేయకపోవడం సరైనది కాదని అన్నారు వెంటనే ఈ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య కానాల సోమయ్య అంబటి బిక్షం బోయిల్లా అర్జున్ హేమ గాని వెంకటేశ్వర్లు బొల్లెపల్లి శ్రీనివాస్ మండవ సైదులు రాయిరాల శ్రీనివాస్ మీసాల మట్టయ్య వీర రాఘవయ్య డివైఎఫ్ఐ నాయకులు కిరణ్ జుట్టుకున్న మట్టయ్య పులి గురవయ్య నంద్యాల పిచ్చిరెడ్డి మార్కపుడి వీరస్వామి నెంబర్ బోయిన వెంకన్న సంద్ర బాలయ్య పూలే గురవయ్య చుట్టుకొండ శీను ఉష యానాల బిక్షమయ్య కాజా మియా తదితరులు పాల్గొన్నారు అనంతరం తాసిల్దార్ బండ కవిత గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది

### ఓటర్ జాబితా తాజాగా ఉండేలా చేర్పులు మార్పులకు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 18:-** ఓటర్ జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా చేర్పులు మార్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆన్ లైన్లో రోజు వారీగా ఓటర్ నమోదు అవుతున్న ఫామ్ 6, 7, 8ల పరిష్కారం, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై మంగళవారం సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిదంగా అభ్యంతరాలు, ఓటర్ కాని విషయాలు, చురునామా మార్పు, బదిలీలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం నిరంతరం కల్పించిందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియకే కాకుండా ఓటర్ జాబితా తయారీ, ప్రక్షాళనలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. నాయకుల సలహాలు, సూచనలు తీసుకున్నారు.



మిర్యాలగూడ, దామరచర్ల, మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్లాల్, సురేష్, పుష్పలత, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, జెఎ ఫణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, పందిరి అనిత, పాతూరి శరత్, బిఆర్ఎస్ నాయకులు డి. రవినాయక్, సీపీఎమ్ జిల్లా కమిటీ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, శ్రీనునాయక్, తెలంగాణ జన సమితి నాయకులు సత్యప్రకాష్ నాయుడు, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్, బిఎస్పీ పట్టణ అధ్యక్షుడు దినేష్ లు పాల్గొన్నారు.

# అత్యుత్తమ మార్కులతో పదోతరగతిలో ఉత్తీర్ణత సాధించాలి

**మిర్యాలగూడ మార్చి 18:-** విద్యార్థులు ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సలహాలతో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉన్నత లక్ష్యంతో చదవాలని అందరూ మంచి మార్కులతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావూరి బాలునాయక్ కోరారు. మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, 10 జీపీఏ వచ్చే విధంగా చదవాలని కోరారు. క్రమశిక్షణ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు



ఎంఇఓ బాలునాయక్

వెంకటయ్య, ఉమామహేశ్వర్, సైదయ్య, శేఖర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, రాము, వెంకటరత్నం, విజయ, పుష్ప పాల్గొన్నారు.

# పోచంపల్లి చేనేత వస్త్రకళ ఎంతో అద్భుతం

## ఎమైటీ యూనివర్సిటీఅసిస్టెంట్ ప్రొఫెసర్ దీప్షిక

చేనేత వస్త్రకళను పరిశీలిస్తున్న ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులు





**భూదాన్‌పోచంపల్లి నవభూమి:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన ఎ మై టీ యూనివర్సిటీ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ లో ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ చదువుతున్న 15 మంది విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ఇక్కత్ చేనేత వస్త్ర కళ తయారీ విధానం పై అధ్యయనం చేయడానికి పోచంపల్లి మీ సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల గృహాలు తో పాటు కళాపునర్వి హ్యాండ్లూమ్ యూనిట్లో చేనేత వస్త్ర కళ సంబంధించిన ప్రక్రియను వారు పరిశీలించి. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ దీప్షిక మాట్లాడుతూ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులు పోచంపల్లి చేనేత వస్త్రకళ పరిశ్రమపై పాఠం ఉండడంతో, ఈపాఠం లో కాకుండా నిజంగా పరిశీలించడం ద్వారా విద్యార్థులకు లభించే సమాచారం కోసం పోచంపల్లిని కొన్నామని అన్నారు.ఇక్కడ కార్మికుల రూపొందిస్తున్న వస్త్ర కళ ను పరిశీలించామని వారన్నారు . ఈ కళ తో ఎంతో అద్భుతంగా కళాకారుల రూపొందించిన వస్త్రాలు అబ్బురపరిచాయని ఆమె తెలిపారు.





# పోలీసు బందోబస్తు మధ్య ఆస్తిపన్ను వసూలు







**మిర్యాలగూడ నవభూమి, మార్చి 18:-** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను వసూలుకు వెళ్లిచెల్లించని దుకాణాలను అధికారులు, సిబ్బంది పోలీసు బందోబస్తూ మధ్య మంగళవారం సీజ్ చేశారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద బి. సైదానాయక్ దుకాణదారుడు సుమారు రు. 2.90లక్షలు రెండు సంవత్సరాలుగా బకాయి ఉండగా రెడ్ నోటీస్ పది రోజుల క్రితం ఇవ్వగా చెల్లించక పోవడంతో తాళలు వేసేందుకు యత్నించగా వాగ్వదానికి దిగారు. చెల్లించక పోవడంతో సీలు వేశారు. అదేవిధంగా సాగర్ రోడ్డులోని టాప్ షాప్ యజమాని రెండు సంవత్సరాలుగా రూ. 2,29,860లు బకాయి ఉండగా సీలు వేశారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని దుకాణ సముదాయంలో 6దుకాణాలు రూ.6,60,465లు బకాయి ఉండగా సీలు వేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# లారి ఢీకొట్టడంతో ఒకరి మృతి..ఆటో డ్రైవర్, భార్యకు గాయాలు

**మిర్యాలగూడ నవభూమి మార్చి 18:-** మిర్యాలగూడ మండలం నాగార్జునసాగర్ రోడ్డుపై సాంబాశివ రైస్ మిల్లు వద్ద మంగళవారం సాయంత్రం ఆగి ఉన్న ఆటోను అజాగ్రత్తగా వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో ఆటో డ్రైవర్ కాటం ఆంజనేయులు, భార్యకు గాయాలు కాగా ప్రయాణికుడు కృష్ణకుమార్ అక్కడికక్కడే చనిపోయాడని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నరు.



# ఆర్థిక వ్యూహాలతోనే సమాజ పురోభివృద్ధి

## గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 18:-**అర్థశాస్త్రం కేవలం శాస్త్రం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంతో సంబంధం కలిగి ఉందని, మనం కేవలం విద్యతో కాకుండా, ఆర్థిక వ్యూహాలతో, ఆర్థిక దృష్టితో, సమాజాన్ని మరింత ముందుకు నడిపించాలని గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం పేర్కొన్నారు. కెఎన్ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన రెండురోజుల జాతీయ సదస్సు చివరిరోజు మంగళవారం ప్రిన్సిపల్ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సేమినార్ ద్వారా మనం ఆర్థిక దృష్టితో కొత్త దారులను, సూత్రాలను, ఆలోచనల్ని సమర్థవంతంగా ఆవిష్కరించగలిగామని, ప్రారంభంలో ఆర్థిక సూత్రాలపై వివిధ అంశాలను, సవాళ్లను, ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై లోతైన చర్చలు జరిపామని, మనం చేసిన అధ్యయనం, అన్వేషణ, మరియు చర్చలు మనకు కొత్త జ్ఞానం, అవగాహన ఇచ్చాయని తెలియజేసారు. నేడు పొందిన విజ్ఞానం, నూతన ఆలోచనలను రేకెత్తించి, వాటిని అనుసరించగలిగితే మన జీవితాలకు, సమాజానికి, ఆర్థిక రంగానికి ఎంతో ప్రయోజనకరంగా మార్చుకోగలమని బాధ్యత మనపై ఉందని ప్రొఫెసర్ అన్నాసాగర్ సూచించారు.సదస్సు ఒక మంచి పరిణామంతో ముగిసింది. పలు అధ్యయనాల ద్వారా, దృఢమైన ఆర్థిక విధానాలు మరియు వాటి ప్రభావం ప్రజలపై ఎలా ఉంటుందో, అత్యంత సమయోచిత మరియు వ్యూహాత్మక ఆర్థిక చర్చలు సాగాయి. సదస్సులో భాగస్వామ్యం చేసిన ప్రతిభావంతులైన వ్యక్తులు, మరియు వారి పరిశోధనలు, దేశవ్యాప్తంగా ఆర్థిక వ్యూహాలకు నూతన దిశలను సూచించారు.ముగింపు సమావేశంలో అనేకమంది వక్తలు, విద్యార్థులు అర్థశాస్త్రంపై పత్రసమర్పణ చేసారు. రెండురోజుల భోజన సదుపాయాన్ని కలిగించిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్, సెమినార్ కిట్ దాతలైన రాపోలు భాస్కర్ కు సెమినార్ సమవయకర్త డా. నరేష్ ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాల భవనం.. వినియోగంలో లేదేమీ?

**భువనగిరి నవభూమి :** పట్టణ ప్రజల సామూహిక అవసరాలు, స్థానికుల ఆర్థిక స్థిరత్వం లక్ష్యంగా కోట్ల రూపాయల వ్యయంతో దశాబ్దం క్రితం భువనగిరి మునిసిపల్ పరిధిలో నిర్మించిన కమ్యూనిటీ భవనం నిరుపయోగంగా ఉంది. ఫలితంగా విశాలమైన ఆ భవనం కాస్తా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. సుమారు 15 సంవత్సరాల క్రితం ఒక్కొక్కటి సుమారు రూ.55 లక్షల వ్యయంతో పట్టణంలోని సింగన్నగూడెం, అర్బనకాలనీ ఒక్కోటి చొప్పున రెండు కమ్యూనిటీ భవనాలను నిర్మించారు. ఆ భవనాలలో స్థానికుల సామూహిక అవసరాల కోసం విశాలమైన హాల్స్, సమావేశాల కోసం ప్రత్యేక గదులు, స్థానికులు ఉపాధి పొందేందుకు మడిగెలు, వ్యక్తిగత అవసరాల కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లతో పాటు సువిశాల పార్కింగ్ సదుపాయంతో భవనాలను నిర్మించారు.సింగన్నగూడెంలో..సింగన్నగూడెం కమ్యూనిటీ హాల్‌లో కొన్నేళ్ల క్రితం పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయగా తదనంతరం అదే భవనంలో పంచాయతీరాజ్ ఎస్ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ మూతపడగా కమ్యూనిటీ హాల్ మాత్రం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వ కార్యాలయానికి ఉపయోగపడుతోంది. అయితే ఆ విశాల భవనాన్ని వినియోగించుకుంటున్న పంచాయతీరాజ్ శాఖ మాత్రం మునిసిపాలిటీకి నయా పైసా అద్దెను మాత్రం చెల్లించడం లేదు.అర్బనకాలనీలో.. అర్బనకాలనీలోని కమ్యూనిటీ భవనం పరిస్థితి పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. నిరుపయోగంగా ఉన్న ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.